## Chatrapati - by Rajamouli

Back

| | |
|---|---|
| Year Released | : 2005 |
| Language | : Telugu |
| Actors | : Prabhas, Sriya |
| Music Director | : MM Keeravani |
| Director | : Rajamouli |
| Reviewer | : Parthu<br>Read telugODu Review |

ఈ పేజీని పంపండి

ఈ మధ్య వేరే పనుల లో కొంచం బిజీ అవటం వల్ల, సినిమాలు చూడటం బాగా తగ్గింది. అతి కష్టం మీద, కేసెట్ తెచ్చిన 2 వారాలకి, కొద్దికొద్దిగా చూస్తూ ముగించిన చిత్రం "చత్రపతి".



ఆంధ్రా వాళ్ళు IT అయితే అమెరికా లో, ఇంకేదైనా అయితే గల్ఫ్ లోనూ సెటిల్ అవుతారని తెలుసు, శ్రీలంక ఎప్పటి నుండి వెడుతున్నారో మరి!? దర్శకుడు చెప్పినదాన్ని బట్టి అలా వెళ్ళిన ఫేమిలీ లో భానుప్రియ ది ఒకటి. ఈవిడకి ఒక సొంత పిల్లాడు, ఒక సవతి పిల్లాడు. చాలా సినిమాల్లో మాదిరే, తల్లి పాత్ర మంచిదైతే, సవతి కొడుకుని నెత్తిన పెట్టుకుంటుంది ఆడపడుచుల ఆదరణ కొట్టేద్దామని! ఇక్కడ జిజియా బాయి అదే ఫాలో అయిపోయింది. ఇక "అ", "ఆ", "ఇ", "ఈ" లు కూడా సరిగ్గా చదవడం, రాయడం రాని పసి తమ్ముడికి సవతి సోదరుడి మీద ఎంతో కసి, ద్వేషం వున్నట్టు భారీ డైలాగులతో చెప్పిస్తారు. "హోమ్ ప్రొడక్షన్ అయితే కలిసిరాదని బయట బేనర్ తో ఇంట్రొడ్యూస్ చేయించినట్టు..", వాడికి ఇంట్లో వాళ్ళ అమ్మ చెప్పే దానికన్నా, ఊళ్ళో వాళ్ళ మాట మీదే గురి అన్నట్టు చత్రపతి ని చీదరిస్తుంటాడు "సవతి తల్లి కొడుకని". పాపం భానుప్రియ ఏమో "నువ్వు శివాజివి, ఏదో రోజు చత్రపతి వి" అంటూ తమ్ముడు ముందే అన్నని అందలం ఎక్కిస్తుంటుంది.

ఎప్పటి లానే "విధి" వారితో పేరాంగం ఆడుకుంటుంది. ఫలితం, తల్లి, తమ్ముడిని దూరం

చేసుకుంటూ శివాజీ, పొరుగు వారి తో కలిసి వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ లో సెటిల్ అవుతాడు. దిగులుపడుతున్న శివాజీ ని LB శ్రీరామ్ గాడ్ ఫాదర్ లా చేరదీసి, "బాధపడకురా అబ్బాయ్! ఏదో ఒక పబ్లిక్ ఫంక్షన్ లోనో, ఎలక్షన్ సీజన్ లోనో కనిపిస్తార్లే రా" అని ఓదారుస్తుంటాడు. ఇక, వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ ఏదో "వేలంపాట" లో "బాజీరావు & కో" మనుషులు పాడుకున్నట్టూ, దాని నిండా ప్రభుత్వ సిబ్బంది బదులు, అతని మనుషులే చొక్కాలు లేకుండా తిరుగుతూ, అమ్మాయిల చేత కాళ్ళు నొక్కించుకుంటూ, పోర్ట్ లో లీగల్ activities కంటే, ఇల్లీగల్ activities ఏ ఎక్కువగా సాగిస్తున్నట్టు చూపిస్తారు . "బాజీరావు & కో" ఈ శ్రీలంక శరణార్థులని చవక గా కొని వాళ్ళ చేత తన పనులు చేయించుకుంటుంటాడు. అతని దౌర్జన్యానికి పరాకష్ట గా ఒకటి, రెండు సన్నివేశాల్లో LB శ్రీరామ్ చెంప చెళ్ళుమంటుంది.

ఇక మనల్ని 12 ఏళ్ళు ముందుకి పరిగెత్తిస్తారు...

గ్రాఫిక్ షార్క్ తో కుస్తీ పట్టేసి తనెంత ఉద్దండపిండమో మనకి చెపుతాడు పెద్దైన చత్రపతి మొదటి సీన్ లో. ఇక ఇక్కడనుండి రాజమౌళి మార్కు హింసాత్మక దృశ్యాలు, అతని గత చిత్రాల తాలూకు సన్నివేశాలతో, "చత్రపతి" హోరెత్తించేస్తాడు యుద్ధ వాతావరణం తో. బాజీరావు ని చంపడం, మినిస్టర్ కోట శ్రీనివాస రావు ని బెదరించి, "ఇక నుండీ ఈ అడ్డా మాది" అనడం తో , భారత ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ సర్వ హక్కులూ "బాజీరావు & కో" నుండి "చత్రపతి & కో" కి ట్రాన్స్ ఫర్ చెయ్యబడతాయి.

"మీ అమ్మ నిన్ను తన కోసం కనలేదురా, వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ లో ఇల్లీగల్ activities చేసేవాళ్ళ నుండి రక్షించడం కోసం కంది, నువ్వు శివాజీవి కాదురా, మా పాలిట చత్రపతివి, తిప్పరా మీసం.." అంటూ LB శ్రీరామ్ పాత్ర నేల, బెంచ్ ప్రేక్షకులని ఉత్సాహపరుద్దామని ఉద్వేగం తో అంటాడు. "కల్యాణీ మలిక్" సమకూర్చిన background music అనబడే, అది స్తోత్రమో, పద్యమో, మరి ఇంకేదైనానో, మొత్తానికి "చత్రపతివి, చత్రపతివి" అంటూ వచ్చే కోరస్ లో శివాజీ మీసం తిప్పి "చత్రపతి" అవుతాడు. ఇక రెండో భాగం అంతా చత్రపతి గా చలామణీ అవుతున్నాడు కాబట్టి సింబాలిక్ గా చూపించడం కోసం "చత్రాన్ని" నెత్తి మీద పెట్టారు ఇంటర్వెల్ బాంగ్ లో (ప్రేక్షకులకి నెత్తిన టోపీ పెట్టి నట్టు).

ఇక రెండో భాగం లో "బాజీరావు & కో" చేసిన పనులే, ఇంచుమించు, కాస్త అటూ, ఇటూ గా చత్రపతి & కో చేస్తుంటారు. (జయప్రకాష్ రెడ్డి ని బెదిరించే సన్నివేశాలు etc).ఇక ఆ వ్యవహారం సెటిల్ అయిపోయింది కాబట్టి, దర్శకుడు చత్రపతి తల్లినీ, తమ్ముడినీ వెతుక్కునే పనిలో బిజీ గా వుంచుతాడు. ఈ ప్రక్రియ లో మనకి కూసంత నవ్వుకోడానికి అన్నట్టుగా "అప్రతిష్టుడు" పాత్ర లో వేణు మాధవ్, చత్రపతి ని తాకి, తన్మయం అయిపోయి, అతనితో సందు దొరికినప్పుడల్లా పాటలు పాడే పాత్ర లో శ్రేయ కనిపిస్తారు. చిన్నప్పుడే దూరమైన తమ్ముడు పెద్దవాడై "షఫీ" రూపం లో ప్రేక్షకుల పని పట్టడానికి తయారవుతాడు. అతని జీవిత ఆశయం "అన్నయ్య ని అమ్మ ముందు *edited* చెయ్యటమే" అన్నట్టు చూపిస్తారు. ఒకటి, రెండు సీన్ లలో తల్లి ముందు చత్రపతి ని ఇరికిస్తాడు తమ్ముడు తన కుతంత్రం తో. ఇక ఇక్కడనుండీ, చత్రపతి ఎలా తల్లి ప్రేమని తిరిగి దక్కించుకున్నాడు అన్నది "మొదటి హాఫ్ లో నిర్లక్ష్యం చెయ్యబడ్డ" మహిళా ప్రేక్షకుల కోసం తీసారు దర్శకుడు రాజమౌళి గారు.

"ఆడేసిన సినిమా ని ఆడిపోసుకోవడం అనవసరమేమో.."

కొన్ని సన్నివేశాలు సగటు ప్రేక్షకుడు "ఆవేశం అంటే ఇదిరా" అనుకునేలా చిత్రీకరించిన విధానమే ఆయువు పట్టు అయ్యింది ఈ సినిమా కి. "అప్రదిష్టుడు" కామెడీ చప్పగా లేకపోయినా, అంత గొప్ప గా ఏమీ లేదు. "చిన్న పిల్లాడు-గుడ్డి తల్లి" వూరు వెళ్ళే సీన్, పిల్లలు అందరినీ బీహార్ కి తీసుకెళ్ళేప్పుడు చత్రపతి ఫ్రెండ్ అడ్డం పడే సీన్, గృహప్రవేశం అప్పుడు శివాజీ ఫొటో ని చూపించి తమ్ముడ్ని దణ్ణం పెట్టమనే సీన్, గుడి లో "రజ్ బిహారి" పాత్రని తల్లికి పరిచయం చేసే సీన్, ఇలా, అక్కడక్కడ కొన్ని ఎమోషనల్ గా , బానే హాండిల్ చేసాడు రాజ మౌళి. "సింహాద్రి" లో నరుకుడు ఎక్కువైనా, కథపరం గా చాలా బలమైన సన్నివేశాలు వున్నాయి, NTR నటన, పాటలు ఆకట్టుకున్నాయి. ఇందులో అవి లేవు. మొదటి భాగం నరుకుడు కి కేటాయించారు, రెండో భాగం నసుగుడు కి కేటాయించారు, ఒకటే నస ఆ పిచ్చి తమ్ముడిది! భానుప్రియ అతిగా పోగుడుతున్నట్టు అనిపిస్తుంది, అక్కడ శివాజి చేసిన విషయం ఏమీ లేకపోయినా.తల్లి కి శ్రేయ చేత అన్నం తినిపించే సీన్ లో తిండి వాళ్ళకి వాంతి మనకి అన్నట్టు గా తీసాడు. తరువాత సీన్ లో, సెన్సార్ వాళ్ళు చెవులు మూసుకున్నట్టు వున్నారు , శ్రేయ "లుంగి" మీద విసిరిన కామెంట్స్ కి.

ప్రభాస్ ఏదో చేసాడు. పిల్లాడికి ఇంకా నటన అంతగా వంటబట్టలా. తల్లిని ఫేస్ చేసిన సీన్స్ లో కొద్దిగా పరిణితి కనిపించింది, మొత్తం మీద ఇంకా ఎదగాలి బిడ్డ. వాచకం విషయం లో పెద్దనాన్న గారు హెల్ప్ చేస్తున్నట్టు వుంది "కటకటాల రుద్రయ్య" గుర్తొచ్చారు. పాటల్లో కొద్దిగా వళ్ళు వంచాడు."గళ్ళ లుంగీ.." పాట లో బాగా చేసాడు.

కీరవాణి తన బాణీ లనే మళ్ళీ వినిపించారు "మన్నేల తింటివి రా కృష్ణా.." అన్నది, ఇది వరకే "రాజహంస" (అబ్బాస్, సాక్షి, సింగీతం శ్రీనివాసరావు) అనే సినిమా లో వినిపించారు. "A వచ్చి B పై వాలి" అనే పాట లో గాత్రదానం చేసిన ఆ మహానుభావుడు ఎవరో గానీ, చిరంజీవి బ్లడ్ బాంక్ లో అతని చేత రక్తదానం చేయించాలి మళ్ళీ అలా పాడకుండా. రాజ మౌళి ఎన్నాళ్ళు ఇలా "అనాధ-ఆపద్బాంధవ" టైపు చిత్రాలే చేస్తాడో చూడాలి! భానుప్రియ కి పాపం నోరు నొక్కేసారు మొదటి హాఫ్ లో! రెండే డైలాగులు, BV పట్టాభిరామ్ hypnotize చేసినట్టు "నువ్వు చత్రపతి వి అవుతావ్, నేను జిజియాబాయి ని అవుతా". ఇదే గోల!

చూడండి, మీ వీలు చూసుకొని.

Reviewer : telugODu
Read Parthu Review

ఈ పేజీని పంపండి

ఉప్మా అయినా, పులిహోర అయినా, అందులో పెరుగు కలుపుకొని తినడం నా స్టయిల్. ఎలాంటి సినిమా అయినా, దాన్ని హింస లో ముంచి, రక్తపు రంగులు అద్ది, శాడిజం పూతలతో అలంకరించి అందించడం రాజమౌళి స్టయిల్. హింసాద్రి అనబడే "సింహాద్రి" లో మొదలైన రాజమౌళి లోని క్రూరత్వం, "సై" లో మరింతగా ఎదిగింది. జుగుప్స కలిగించే హింసాత్మక సన్నివేశాలు తీయడం

లో బెస్ట్ అనిపించుకుంటాడు. అలాంటి రాజమౌళి, తల్లి సెంటిమెంట్ తో తీసిన చిత్రం "చత్రపతి".

శ్రీలంక లో బ్రతుకుతున్న రాజ్యలక్ష్మి (భానుప్రియ) కి ఇద్దరు కొడుకులు. ఒకరు సవితి కొడుకు శివాజి, మరొకరు సొంత కొడుకు అశోక్. శివాజి కి చిన్నప్పటి నుండీ అమ్మంటే అమితమైన ప్రేమ. అమ్మ కూడా, శివాజిని ప్రేమగానే చూస్తుంది. తల్లి, తనకన్నా ఎక్కువగా శివాజిని ప్రేమించడం, అశోక్ భరించలేకపోతాడు. వీలైనంతగా అబద్ధాలు చెప్పి, అమ్మ శివాజిని శిక్షించేలా చేస్తూంటాడు. శ్రీలంక వదిలి పారిపోవాల్సి వచ్చినప్పుడు కూడా, మంటల్లో పడి శివాజి చనిపోయాడు అని నమ్మించి, శివాజి నుండి తల్లిని దూరంగా తీసుకెళతాడు. శరణార్థులుగా వచ్చి వైజాగ్ చేరుతారు శివాజి, అతనితో పాటు కొంత మంది. వీళ్ళందరూ బాజిరావ్ అనే రౌడి పరగణాలో, కాట్రాజ్ అనే మరో చోటా రౌడీ క్రింద, వాళ్ళ అక్రమ వ్యాపారాలకు సహాయం చేస్తూ బ్రతుకుతూంటారు. అలాగే పెరిగి పెద్దవాడు అవుతాడు శివాజి (ప్రభాస్). ఆవేశం రగులుతున్నా, అసహాయులం అని తోటివారు వారిస్తూంటే, కాట్రాజ్, బాజిరావ్ అకృత్యాలు చూస్తూ ఊరికే ఉంటాడు శివాజి. ఇదెలా ఉన్నా, తన తల్లి కోసం అన్వేషణ కొనసాగిస్తూ ఉంటాడు. ఆ నేపథ్యం లోనే, కథానాయిక నీలు (శ్రియ) పరిచయం అవుతుంది. ఆమె కలెక్టర్ ఆఫీస్ లో పనిచేస్తూ వుంటుంది. అశోక్(షఫీ) కూడా తన తల్లితో పాటు వైజాగ్ లో ఉంటాడు. ఓ సంఘటన ద్వారా, శివాజిని గుర్తుపడతాడు. ఈసారి శివాజిని నిజంగా చంపేసి, తన తల్లికి శాశ్వతంగా దూరం చెయ్యాలి అని, విలన్స్ తో చేతులు కలుపుతాడు.

ఒకానొక సందర్భం లో శివాజి ఆవేశం కట్టలు తెంచుకొని, కాట్రాజ్ ను చంపడం తో మొదలైన శివాజి ప్రస్థానం, బాజిరావ్ ను కూడా చంపడం తో అతన్ని ప్రజలకోసం పోరాడే చత్రపతిగా మారుస్తుంది. ఆ తర్వాత, అశోక్ తనను తాను పరిచయం చేసుకోవటం, తల్లి, తమ్ముడు కోసం శివాజి పడే తాపత్రయం, అశోక్ ఎలా తన తప్పు తెలుసుకుంటాడు, శివాజి తల్లిని కలుసుకోవడం, విల్లన్స్ ని చంపడం తో సినిమా ముగుస్తుంది.

క్లుప్తంగా కాకపోయినా, విపులంగా అయినా కథ అది. పెద్దగా ట్విస్ట్ లు ఏమీ లేవు. ఊహించినట్టే సాగుతూ ఉంటుంది. కథ బానే ఉంది. స్క్రీన్-ప్లే లోనే కాస్త లోపం. సెంటిమెంట్, ఏక్షన్ మిక్స్ చేయాలనుకున్నప్పుడు, చివరిదాకా, రెండింటినీ టచ్ చేస్తూ వెళ్ళాలి. చిత్రం మొదటి భాగం లో ఏక్షన్, రెండవ భాగం లో సెంటిమెంట్ అంటే కుదరదు. సినిమ టైటిల్ చత్రపతి అని కాకుండా, "అమ్మ కోసం" అని పెడితే, చక్కగా ఉండేది. రెండవ భాగం మొత్తం అమ్మ కోసమే బ్రతుకుతూ ఉంటాడు మరి! మొదటి భాగం లో, శ్రియను పరిచయం చెయ్యడం కోసమే తప్ప, ఎక్కడా హీరో అమ్మ కోసం వెతికినట్టు కనిపించడు!

**పాటలు**: రాజమౌళి ముద్ర ఇక్కడ కూడా కనబడుతుంది. అందుకేనేమో, పోస్టర్ల మీద, చివరి ఫ్రేమ్, గ్రూప్ ఫోటో మీద కూడా "An(???) S S Rajamouli Film" అన్న స్టాంప్ కనబడుతుంది. సరే, మళ్ళీ పాటల విషయానికి వస్తే, ఇంతకు ముందు సినిమాల ఫార్ములా నే కొంచం ఫాలో అయ్యాడు అనిపిస్తుంది. అంటే, ఒక రొమాంటిక్ టచ్ ఉండే పాట (నన్నేదో సెయ్యమాకు టైప్ లో) "గుండు సూది" పాట. చివారాఖరి పాట, మాస్ బీట్స్ పాట "గళ్ళ లుంగీ" పాట (నువ్ విజిలేస్తే, గూట్లో ఉంది బెల్లం ముక్క). రెండూ సో సో సాంగ్స్. ఓ అయిటెమ్ సాంగ్ (చీకులమ్మే చిన్నది టైప్ లో). "సుమ్మమ్మ సూరియ" ఆర్తి తో పాట. మరో అనవసరమైనా, అర్థం పర్థం లేని మాటలతో కూడిన పాట! చిత్రీకరణ పరం గా కొంచెం బెటర్. "మన్నేల తింటివిరా కృష్ణా" అల్రెడీ రాజహంస లో ఇచ్చిన పాటే,

కొద్దిగా, నాటు తిరిచ్స్, నాటు బీట్స్ తో, వాడుకున్నారు. రికార్డింగ్ డాన్సర్స్ పాట ఇది. ఆ రికార్డింగ్ డాన్సర్ మళ్ళీ సినిమాలో కనబడదు కదా, ఆ కొరత కొన్ని చోట్ల శ్రియ తీరుస్తుంది, ఆల్మోస్ట్ అదే టైప్ కాస్ట్యూమ్స్ తో (పాటల లో). "A వచ్చి B పై వాలి" చెత్త లిరిక్స్ ఉన్నా, చిత్రీకరణ బావుంది. "నల్లని వన్నీ నీళ్ళని" తల్లి సెంటిమెంట్ సాంగ్. కొడుకుని, అపార్థం చేసుకొని బెత్తం తో కొట్టిన తల్లి, తప్పు తెలుసుకొని, బాధ పడుతూ, ఆ మాత్రం దానికే "మమతకే తగనని తొలిసారి తెలిసింది" అని పాడటం, heights of exaggeration!. "ఛత్రపతి" టైటిల్ సాంగ్... ok. Background మ్యూజిక్ ఈ జనరేషన్ కు తగ్గట్టు లేదనిపిస్తుంది. కొంచెం పాత సినిమాల స్టయిల్ లో "సన్నాయి" ఊదుడు ఎక్కువ!

Fights: షార్క్ తో ఫైట్! వేణు మాధవ్ కామెడీ తరువాత, బెస్ట్ కామెడీ సీన్ ఏమో! ఇంత చెత్త గ్రాఫిక్స్ ఫైట్, మరేదీ లేదేమో! ఈరోజు విన్న వార్త.. ఈ ఫైట్ రి-షూట్ చేస్తున్నారని. మిగతా ఫైట్స్ బాగానే ఉన్నాయి. ఇంతకు ముందే చెప్పినట్టు, రాజమౌళి మార్క్ శాడిస్టిక్ హింస కనబడుతుంది. ఒకానొక సీన్ లో, ఓ రౌడీ ఓ పిల్లాడి తల సుత్తితో బద్దలు కొట్టడం (డైరెక్ట్ గా కాకపోయినా) చూపిస్తారు. ఇంత ధారుణమైన అయిడియాలు, రాజమౌళి కే వస్తాయి! కాట్రాజ్ ను చంపే ఫైట్ బావుంది. ప్రభాస్ కున్న వెల్ బిల్ట్ బాడీ ని చక్కగా ఉపయోగించుకొని, మాస్ హీరో గా అతన్ని ఓ మెట్టు పైకి ఎక్కిస్తుంది ఈ సినిమా.

నటన పరంగా ప్రభాస్ చాల మెరుగు అయ్యాడు. డాన్సుల్లో బాగా తేలిపోయాడు. చాల ఇంప్రూవ్ కావాలి. శ్రియ పాత్ర రొటీనే. కమర్షియల్ చిత్రాలలో కథానాయిక పాత్ర. పాటలకూ, అక్కడక్కడా కాసిన్ని డైలాగ్స్! విలన్స్ గుంపు లో, కోట బాగా చేశాడు. మంచి కామెడీ కూడా పండించాడు. ప్రదీప్ రావత్ రంకెలెయ్యడం, గుర్రు గుర్రు మని చూడటం, తప్ప చెయ్యడానికి ఏమీ లేదు. అశోక్ గా చేసిన షఫీ, తల్లి పాత్రలో భానుప్రియ తమ పాత్రల పరిధి మేరకు, బాగా చేశారు. వేణు మాధవ్, "అప్రతిష్టుడు" (అపరిచితుడు పేరడీ) కామెడీ ఎక్సలెంట్. ఆ పాత్ర కు చివర్లో ట్విస్ట్, మరీనూ! ఉన్న రెండు నిముషాలైనా, జయప్రకాష్ రెడ్డి కామెడీ కూడా చాలా బావుంటుంది.

కొన్ని చోట్ల డైలాగ్స్ బావున్నాయి. "ఒట్టేసి ఒక మాట, వెయ్యకుండా ఒక మాట చెప్పనమ్మా" అన్న డైలాగ్ చాలా బావుంది. సీన్ కు కావలసిన ఫీల్ ని ఇస్తుంది.

రాజమౌళి మార్క్ 100% హింసాత్మక చిత్రం కాకుండా, కాస్త తల్లి సెంటిమెంట్ ను కూడా ఎన్నుకోవడం కాస్త ఆహ్వానించదగ్గ మార్పు. ఫైట్స్ లో క్రూరత్వం పాళ్ళు తగ్గిస్తే బావుండేది. సినిమాల్లో విలన్స్ చేసే ఈవ్ టీజింగ్ విషయం లో, మన డైరెక్టర్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఇలాంటి విషయాల్లో కాకుండా, కాస్త మంచి విషయాల్లో తమ క్రియేటివిటీ చూపిస్తే బావుంటుంది. ఇందులో ఓ సీన్, చాల ధారుణంగా ఉంటుంది. ఇంకో సీన్ లో కాట్రాజ్ డైలాగ్స్ కూడా. కనీసం, మైనర్ ఆడపిల్లల మీద ఈవ్ టీజింగ్ / అత్యాచారాలను / అభ్యంతరకర సంభాషణలు అయినా, మన సెన్సార్ వాళ్ళు object చేస్తే బావుంటుందేమో!

ఇంటర్వెల్ టైమ్ కే సినిమా క్లైమాక్స్ అయిపోయిన ఫీలింగ్ రావటం, రెండవ భావం మొత్తం తల్లి, తమ్ముడు కోసం శివాజి పడే తాపత్రయం తో, రెండవ భాగం ధారుణంగా డ్రాగ్ చేసినట్టు అనిపిస్తుంది.

$10 పెట్టి థియేటర్ కు వెళ్ళి చూసే చిత్రం కాకపోయినా, కేసెట్ లేక DVD తెచ్చుకొని, ఓ సారి చూడగలిగే చిత్రం.